సాక్షి
వనపర్తి
ఆదివారం, 8, అక్టోబర్, 2023



పేకాట, కోడి పందేలు
నాగర్‌కర్నూల్ జిల్లాలో పేకాట, కోడిపందేలు జోరుగా సాగుతున్నాయి.
వివరాలు 8లో ▸



'మిషన్' సక్సెస్..
ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు మిషన్ పేరుతో నిరుద్యోగులకు ఉచిత శిక్షణ ఇస్తున్నారు.
వివరాలు 10లో ▸

గరిష్ఠం/కనిష్ఠం
38.2 /19.4
వాతావరణం
ఆకాశం కొంత మేర మేఘావృతమై ఉంటుంది. సాయంత్రం, రాత్రి సమయంలో ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది.

మూగజీవాల అరిగోస



మదనాపురం మండలం నర్సింగాపురం గ్రామంలో టీకాలు ఇస్తున్న పశు వైద్యసిబ్బంది (ఫైల్)

- లంపిస్కిన్ వ్యాధితో మృత్యువాత పడుతున్న పశువులు
- అందుబాటులో ఉన్న మందులతో చికిత్స అందిస్తున్న పశువైద్యులు
- ఆందోళనలో పశు పోషకులు

మదనాపురం: జిల్లాలోని పాడి పశువులు, మూగజీవాలు లంపిస్కిన్ వ్యాధి బారినపడి తీవ్ర జ్వరంతో మృత్యువాత పడుతున్నాయి. పశు వైద్యాధికారులు చికిత్స అందిస్తున్నా ప్రయోజనం లేకుండా పోతోందని పశు పోషకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యాధి నియంత్రణకు జిల్లా అధికారులు ప్రత్యేకంగా 28 బృందాలను ఏర్పాటు చేసి టీకాలు ఇచ్చారు. ప్రధానంగా వాతావరణ మార్పులు, దోమకాటుతో వ్యాధి తీవ్రత అధికమవుతుందని అధికారులు చెబుతున్నారు. చర్మానికి బొబ్బలు వచ్చి పగిలి రక్తస్రావం అవుతుండటంతో పశువులు కళ తప్పి మృత్యువాత పడుతున్నాయి.

తెల్లజాతి పశువులకు అధికం..

వ్యాధి సోకిన దూడలు మూతి వాచి తల్లితో పాలు తాగలేక చనిపోతున్నాయి. గేదెల్లో ఈ వ్యాధి లక్షణాలు అధికంగా కనిపిస్తున్నాయి. ఆవులు, కోడెలు, దూడలు ఈ వ్యాధి బారిన పడటంతో పోషకుల్లో ఆందోళన మొదలైంది. జిల్లాలో 55 వేలకుపైగా ఆవులు, కోడెలు ఉన్నాయి. ముందస్తుగా అధికారులు వీటిలో 49,167 (89 శాతం) వాటికి టీకాలు ఇచ్చారు. తెల్లజాతి పశువులకు ఈ వ్యాధి అధికంగా సోకుతోంది.

ముందస్తు చర్యలతోనే..

ఓ పక్క సరైన వర్షాలు కురవక, పశుగ్రాసం దొరకక పోషకులు ఇబ్బందులు పడుతుండగా.. మరోవైపు వ్యాధులు మరింత ఆందోళనకు గురిచేస్తున్నాయి. గేదెలు గాలికుంటి వ్యాధిన పడటంతో పాల ఉత్పత్తి తగ్గుతోంది. ప్రధానంగా పెబ్బేరు సంతకు తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక తదితర ప్రాంతాల నుంచి పశువులు వస్తుంటాయి. అక్కడి నుంచి తీసుకొచ్చిన పశువులకు ఉన్న రోగాలు వేగంగా వ్యాపిస్తున్నాయని పశు వైద్యాధికారులు చెబుతున్నారు. సంతలో కొనేవారు, విక్రయించేవారు తగిన జాగ్రత్తలు తీసుకొని ముందస్తుగా టీకాలు వేయించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

చికిత్స అందిస్తున్నాం..



జిల్లాలోని పశు పోషకులను లంపిస్కిన్ వ్యాధి ఇబ్బందులకు గురిచేస్తుంది. వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా పశువులు రోగాల బారిన పడుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనల మేరకు గోట్‌ఫాక్స్ టీకాలు ఇస్తున్నాం. పర్యవేక్షణ ఉండాలి.
– మధుసూదన్, జిల్లా పశువైద్యాధికారి

మండలాల వారీగా టీకాల పంపిణీ ఇలా..

మండలం	సంఖ్య
పాన్‌గల్	4,998
కొత్తకోట	4,866
చిన్నంబావి	4,076
అమరచింత	3,780
వనపర్తి	3,715
వీపనగండ్ల	3,715
శ్రీరంగాపురం	3,499
పెబ్బేరు	3,363
పెద్దమందడి	3,246
ఖిల్లాఘనపురం	3,222
ఆత్మకూరు	3,211
గోపాల్‌పేట	3,178
మదనాపురం	2,558
రేవల్లి	3,003

ఆర్టీసీకి దసరా సీజన్

రీజియన్ వ్యాప్తంగా 374 అదనపు సర్వీసులు



పండుగ రోజుల్లో బస్సు ఎక్కుతున్న ప్రయాణికులు (ఫైల్)

- ఏపీలోని పలు పట్టణాలకు ప్రత్యేక బస్సులు
- హైదరాబాద్ రూట్లోనే అధికంగా రాకపోకలు

స్టేషన్ మహబూబ్‌నగర్: ఈ ఏడాది దసరా పండుగను పురస్కరించుకొని మహబూబ్‌నగర్ రీజియన్‌లో 374 ఆర్టీసీ అదనపు బస్సు సర్వీసులు తిరగనున్నాయి. ఈ అదనపు సర్వీసులు ఈ నెల 13 నుంచి 23 వరకు నడపనున్నారు. దసరా పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకొని రీజియన్‌లోని అన్ని డిపోల నుంచి అదనపు సర్వీసులు నడపనున్నారు. రోజువారీ బస్సులతోపాటు అదనంగా బస్సులు నడపడానికి అధికారులు తగిన ప్రణాళిక రూపొందించారు.

రీజియన్ పరిధిలో ఇలా..

డిపో	అదనపు సర్వీసులు
మహబూబ్‌నగర్	54
వనపర్తి	54
గద్వాల	46
అచ్చంపేట	46
కల్వకుర్తి	46
నారాయణపేట	34
కొల్లాపూర్	34
నాగర్‌కర్నూల్	34
షాద్‌నగర్	26

ఈసారి అధికంగా 29..

దసరా పండుగను పురస్కరించుకొని మహబూబ్‌నగర్ రీజియన్ వ్యాప్తంగా 374 అదనపు సర్వీసులు నడవనున్నాయి. గతేడాది దసరా పండుగ సందర్భంగా 345 అదనపు బస్సులు నడపగా ఈసారి 29 అధికంగా బస్సులు నడపనున్నారు. ముఖ్యంగా మహబూబ్‌నగర్ బస్టాండ్ నుంచి హైదరాబాద్ రూట్లో అదనపు సర్వీసులు నడపనున్నారు. ఇటు హైదరాబాద్, అటు మహబూబ్‌నగర్ మధ్య ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండడం దృష్ట్యా అదనపు సర్వీసులు తిరగనున్నాయి. ఈ రూట్లోనే ఆర్టీసీకి అధిక ఆదాయం వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా 13న 62 బస్సులు, 16న 6, 19న 62, 23న 62 బస్సులు అధికంగా నడపడానికి తగిన చర్యలు తీసుకుంటున్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు సైతం..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు నగరాలు, పట్టణాలకు మహబూబ్‌నగర్ ఆర్టీసీ రీజియన్ నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు. హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్ మీదుగా విశాఖపట్నం, విజయవాడ, రాజమండ్రి, అమలాపురం, కడపతోపాటు ఇతర ప్రధాన పట్టణాల వరకు సూపర్ లగ్జరీ బస్సులు నడపనున్నారు. ఈ మేరకు దాదాపు 40 బస్సులను అందుబాటులో ఉంచనున్నారు. పండుగ రోజులతోపాటు తిరుగు ప్రయాణం రోజుల్లోనూ ఓపీఆర్ఎస్ ప్రకారం (రిజర్వేషన్ బుకింగ్) ఈ ప్రత్యేక బస్సులను నడపడానికి చర్యలు తీసుకుంటున్నారు.

పెరగనున్న ఆదాయం..

దసరా పండుగ సందర్భంగా సాధారణ రోజుల కంటే రీజియన్‌కు కొద్దిమేర ఆదాయం పెరిగే అవకాశం ఉంది. పండుగ ప్రారంభ మూడు రోజులు, ముగింపు అనంతరం రెండు రోజుల్లో బస్సుల్లో ప్రయాణించేవారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. దీంతో ఆర్టీసీకి ఆదాయం పెరుగుతుంది.

ప్రయాణికుల సౌకర్యార్థం..



దసరా పండుగను పురస్కరించుకొని ప్రయాణికుల సౌకర్యార్థం అదనపు బస్సు సర్వీసులు నడపనున్నాం. అన్ని డిపోల నుంచి ప్రత్యేక బస్సులు నడుస్తాయి. వీటితోపాటు ప్రయాణికుల రద్దీని బట్టి మరిన్ని బస్సులు నడపడానికి తగిన చర్యలు తీసుకుంటాం. ప్రజలు ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలి.
– శ్రీదేవి, ఆర్టీసీ రీజినల్ మేనేజర్, మహబూబ్‌నగర్

న్యూస్‌రీల్

మోడల్ స్కూల్ తనిఖీ



కొత్తకోట రూరల్: మండలంలోని అమడబాకుల సమీపంలో ఉన్న మోడల్ స్కూల్, కళాశాలను శనివారం మోడల్ స్కూల్ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ సరోజినీదేవి ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం టీచింగ్ డైరీ, సిలబస్ ప్లాన్లను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. పాఠశాలలో విద్యార్థులకు నిర్వహిస్తున్న పరీక్షల తీరును పరిశీలించారు. ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ నరేకుమార్‌కు సూచించారు. ఆమె వెంట స్కూల్ మానిటరింగ్ టీం సభ్యుడు రవికుమార్, ఉపాధ్యాయ బృందం నాగరాజు, వైశాలి, సరిత, మంగమ్మ, రాఘవేంద్రశర్మ, చిన్నరాములు, సంజీవ్‌కుమార్, చంద్రశేఖర్, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

'రాహుల్‌పై ఆరోపణలు సరికాదు'



పెబ్బేరు రూరల్: భారత్ జోడోయాత్ర ద్వారా దేశ ప్రజల మద్దతు పొందిన నాయకుడు రాహుల్‌గాంధీ అని డీసీసీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ అన్నారు. శనివారం పెబ్బేరులోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాహుల్‌కు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక బీజేపీ నాయకులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని.. వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులమంటూ కొందరు ఢిల్లీకి వెళ్లి మాజీ మంత్రి చిన్నారెడ్డికి టికెట్ వద్దని వారి స్థాయిని దిగజార్చుకుంటున్నారని.. గత ఎన్నికల సమయంలో కూడా ఇతర పార్టీ నేతలతో స్వలాభం పొంది పార్టీ ప్రతిష్టను, పార్టీ నాయకుడిపై బురదజల్లే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ప్రయత్నాలు ఆపకపోతే చేస్తున్న తప్పులను బయట పెట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇప్పటికైనా తమ తప్పులను తెలుసుకొని పార్టీ శ్రేయస్సు కోసం డా. చిన్నారెడ్డికి మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దుల విజయవర్ధన్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి మన్యం, ఉపాధ్యక్షులు వీరస్వామి నాయుడు, వెంకట్రామిరెడ్డి, రాము, నరేందర్, ఆనంద్‌సాగర్, చంద్రశేఖర్, ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఆర్ శంకరన్‌కు ఘన నివాళి

పెబ్బేరు రూరల్: జిల్లాకేంద్రంలోని ప్రజా వైద్యశాల సమీపంలో ఉన్న పార్క్‌లో శనివారం టీజేఏసీ ఆధ్వర్యంలో ఎస్‌ఆర్ శంకరన్ 13వ వర్ధంతి నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జెడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన వివిధ సంఘాల నాయకులతో కలిసి శంకరన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. విద్యతోనే సామాజిక మార్పు సాధ్యమవుతుందన్నారు. బడుగు, బలహీన, గిరిజన, ఆదివాసి విద్యార్థులు చదువుకున్నప్పుడే శంకరన్‌కు ఘన నివాళి అర్పించిన వారమవుతాయమని వివరించారు. దేశంలోని కలెక్టర్లు, ఎస్పీలందరికి శాంతిదూతగా నిలిచిన గొప్ప వ్యక్తని కొనియాడారు. కార్యక్రమంలో ప్రజావాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్, నాయకులు రమేష్, నాగరాజు, గంధం నాగరాజు, శోభాషణ్, శ్రీనివాసాచారి, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.



అభివృద్ధే లక్ష్యం.. అభ్యున్నతే ధ్యేయం



శ్రీరంగాపురం మండలం నాగసానిపల్లిలో స్థానికులతో ముచ్చటిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

వనపర్తి: ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. శనివారం నియోజకవర్గంలోని అడ్డాకుల, గోపాల్‌పేట, వనపర్తి, పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండలాల్లోని గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేసిన మంత్రి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రహదారుల నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పనతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమన్నారు. సంక్షేమ పథకాల అమలుతో బడుగు, బలహీనవర్గాలకు అండగా నిలుస్తోందని.. ఉన్నత లక్ష్యం, ముందుచూపుతో సీఎం కేసీఆర్ ప్రణాళికాబద్ధంగా సంక్షేమ పథకాలను రూపొందించారని తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా పాలన సాగుతోందని.. అన్నివర్గాల జీవితాల్లో మార్పునకు పని చేస్తున్నామన్నారు. తొమ్మిదేళ్ల పాలనలో వందేళ్ల భవిష్యత్‌కు బాటలు వేశామని.. దేశానికే ఆదర్శంగా రాష్ట్ర పాలన ఉందని వివరించారు. ఎడారిగా ఉన్న పాలమూరు పల్లెల స్వరూపం సాగునీటి రాకతో మారిపోయిందని తెలిపారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు సొంత జిల్లాలోనే ఉపాధి అవకాశాలు లభించేలా కృషి చేస్తామన్నారు. పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సాగులో విప్లవాత్మక మార్పులు



వల్లాభాపురం సమీపంలో చెక్‌డ్యాం నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

వీపనగండ్ల: నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగు నీరు అందించాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ సహకారంతో రూ.కోట్లు మంజూరు చేయించి రిజర్వాయర్లు, కాల్వలు నిర్మించామని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని తూముకుంట సమీపంలో సీఆర్ఆర్ నిధులు రూ.4.60 కోట్లతో నిర్మించిన వంతెనను ప్రారంభించడంతో పాటు వల్లభాపురం గ్రామ సమీపంలోని వల్లపురాణి వాగుపై రూ.7.23 కోట్లతో చెక్‌డ్యాం, రూ.3.50 కోట్లతో నాగర్లబండ చెక్‌డ్యాం, రూ.15 కోట్లతో బొడగట్టు రిజర్వాయర్, రూ.3.20 కోట్లతో తూముకుంట వద్ద చెక్‌డ్యాం నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు సాగు, తాగునీటితో పాటు రోడ్లు, విద్య, వైద్యం తదితర వాటిలో అభివృద్ధి సాధించామన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ రామన్‌గౌడ్, ఎంపీటీసీ సభ్యురాలు భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ అంజయ్యనాయక్, ఉపసర్పంచ్ సుజాత, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్, నాయకులు దామోదర్‌రెడ్డి, కిరణ్‌గౌడ్, సాయిరాం, కరుణాకర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, చాపల సాయిబా బా, ఆంజనేయులు, కృష్ణ పాల్గొన్నారు.

బీటీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ..

చిన్నంబావి: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నారని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని దగడపల్లి నుంచి సంపత్రావుపల్లి వరకు రూ.4.50 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. విద్యాపరంగా వెనుకబడి ఉన్నామన్న కారణంతో పాలిటెక్నిక్ కళాశాలను సీఎం మంజూరు చేశారని తెలిపారు. ఈ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలకు డిపాజిట్లు కూడా రావని.. హ్యాట్రిక్ విజయంతో బీఆర్ఎస్‌ను ప్రజలు ఆదరించాలని కోరారు. ఎంపీపీ సోమేశ్వరమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు వెంకట్రమణమ్మ, సర్పంచ్‌లు గోవిందు శ్రీధర్‌రెడ్డి, రామస్వామి, కురుమయ్య పాల్గొన్నారు.

ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దాం

- ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డా. పిడిగం సైదయ్య



జూట్ బ్యాగ్‌లను పంపిణీ చేస్తున్న అసోసియేట్ డీన్ డా. పిడిగం సైదయ్య

కొత్తకోట రూరల్: ప్లాస్టిక్ భూతాన్ని తరిమేసి వెలువడే కాలుష్యాన్ని నిర్మూలిద్దామని మోజర్ల ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డా. పిడిగం సైదయ్య కోరారు. పెద్దమందడి మండలం మోజర్ల సమీపంలో ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన కళాశాలలో శనివారం స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా ఎన్ఎస్ఎస్ విభాగం అధికారులు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్లాస్టిక్‌కు బదులుగా బయో డిగ్రేడబుల్ జూట్ బ్యాగ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'గృహలక్ష్మి'లో పేదలకు అన్యాయం : బీజేపీ

అమరచింత: గృహలక్ష్మి పథకం నిజమైన పేదలకు అందడం లేదని.. కారు, ట్రాక్టర్‌తో పాటు పది ఎకరాల భూమి ఉన్న వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేస్తున్నారంటూ శనివారం బీజేపీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి మేర్వరాజు, పార్టీ పట్టణ అధ్యక్షుడు క్యామ భాస్కర్ మాట్లాడుతూ.. ఇంటి స్థలం ఉండి అద్దె ఇంట్లో నివసించే వారికి గృహలక్ష్మి పథకం అమలు చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఆచరణలో మాత్రం బీఆర్ఎస్ కార్యకర్తలకు లబ్ధి చేకూర్చేలా జాబితా సిద్ధం చేయడం వింతగా ఉందన్నారు. పట్టణంలో వందలాది మంది ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని.. అర్హులను కాదని ఆర్థికంగా, సొంత ఇళ్లు ఉన్న వారికి ఎలా మంజూరు చేశారని మున్సిపల్ పాలకపక్షంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు పేదలకు అండగా ఉండాలే కాని బీఆర్ఎస్ పార్టీ నాయకులకు వత్తాసు పలుకొద్దని హితవు పలికారు. అర్హులకే గృహలక్ష్మి అమలు చేయాలని.. లేనిపక్షంలో పట్టణంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అనంతరం వినతిపత్రాన్ని మున్సిపల్ కమిషనర్‌కు మహ్మద్ ఖాజాకు అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. అర్హులందరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు అశోక్‌కుమార్, మేర్వ అనిల్, నరాల నారాయణ, విజయ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



పుర కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు, దరఖాస్తుదారులు

ఆర్టీసీ ఉద్యోగులకు పురస్కారాలు



పురస్కారం అందుకుంటున్న పూర్వ వనపర్తి డిపో మేనేజర్ పరమేశ్వరి

- రీజియన్‌లో ఉత్తమ డిపోగా వనపర్తి
- ఉత్తమ బస్టాండ్‌గా జడ్చర్ల..
- ఆర్టీసీ ప్రగతిచక్రం పురస్కారాలు అందజేసిన ఎండీ సజ్జనార్

స్టేషన్ మహబూబ్‌నగర్: ఆర్టీసీ సంస్థలో ఉత్తమ పనితీరు కనబరిచిన వారిని హైదరాబాద్‌లోని ఆర్టీసీ కళాభవన్‌లో శనివారం ఆర్టీసీ ప్రగతి చక్రం పురస్కారాలు అందజేశారు. అర్ధ సంవత్సరానికి గాను వివిధ ఛాలెంజ్‌లో ఉత్తమ పనితీరు కనబరిచిన ఉద్యోగులకు ఆర్టీసీ సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ వీసీ.సజ్జనార్ శాలువాలతో సన్మానం చేసి ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ శ్రీదేవి పాల్గొన్నారు.

ఉత్తమ డిపోగా వనపర్తి

వనపర్తి ఆర్టీసీ డిపో నష్టాల నుంచి లాభాల్లోకి రావడంతో రీజియన్‌లో జోనల్‌స్థాయిలో పురస్కారం అందుకుంది. గతేడాది రూ.4.75కోట్ల నష్టాలను అధిగమించి ఈ ఏడాది దాదాపు రూ.2.95కోట్ల లాభాల్లోకి రాగా అప్పటి డిపో మేనేజర్ మహేశ్వరి రూ.లక్షా50 వేల రివా ర్డును అందుకున్నారు. రీజియన్‌లో జడ్చర్ల బస్టాండ్ ఉత్తమంగా ఎంపికచేసి రూ.5వేల రివార్డుతోపాటు పురస్కారం ఇచ్చారు.

ఉద్యోగులకు పురస్కారాలు..

రీజియన్‌లోని డ్రైవర్లు, కండక్టర్లు, ఉద్యోగులు జోనల్ పురస్కారాలు అందుకున్నారు. డిపోల వారీగా ఎం.తిరుపతయ్య (డ్రైవర్–అచ్చంపేట), ఎండీ.అక్రం పాష (పీహెచ్‌బీ డ్రైవర్), సురేంద్ర (ఎంఎఫ్–కల్వకుర్తి), మహబూబ్‌నగర్ డిపోకు చెందిన ఎం.సూర్యకాంత్, స్వాతి, రామస్వామి, నిర్మల, జి.నర్సింహులు (డ్రైవర్లు), జి.రాజేష్ (మెకానిక్), సురేష్‌కుమార్ (మెకానిక్ నాగర్‌కర్నూల్), రాములు, చంద్రకాంత్ (పీహెచ్‌పీ డ్రైవర్, నారాయణపేట), చాంద్‌పాష (సేఫ్టీ వార్డెన్, నారాయణపేట), ఎండీ.మహమూద్, సుతేష్ (టిమ్ డ్రైవర్లు), రమణ (పీహెచ్‌బీ డ్రైవర్ వనపర్తి).

6వ రోజు కొనసాగిన దీక్షలు



ఆత్మకూర్: ఆత్మకూర్‌ను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని కోరుతూ ఆరో రోజు శనివారం స్థానిక గాంధీచౌక్‌లో డివిజన్ సాధన సమితి, బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. అన్ని అర్హతలున్న ఆత్మకూర్‌ను ఇచ్చిన మాట ప్రకారం డివిజన్ చేయాలంటూ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు లేఖలు రాసి పోస్ట్ చేశారు. ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు అనువైన వనరులు ఉన్నాయని.. ప్రత్యేక దృష్టిసారించి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ, బీజేవైఎం నాయకులు అశ్విన్‌కుమార్, నాగేందర్‌రెడ్డి, కొండాపురం రాము, బోరెల్లి రాము, బాలకృష్ణ, శ్యాం, చందు, సూరి, లక్ష్మీనారాయణ, డివిజన్ సాధన సమితి నాయకులు గడ్డం శ్రీనివాస్‌యాదవ్, ఆనంద్, చిన్ననర్సింహ, ఖాజాపాషా, జుబేర్, రవీందర్ రెడ్డి, జావేద్ తదితరులు పాల్గొన్నారు.

పుర పాలకమండలి తీర్మానం..

ఆత్మకూర్‌ను రెవెన్యూ డివిజన్ చేయాలంటూ పుర పాలకమండలి సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. తీర్మానం కాపీని కలెక్టర్‌కు పంపించారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్లు చెన్నయ్య, అశ్విన్‌కుమార్, మహేశ్వరి, పోషన్న, యాదమ్మ, నాగలక్ష్మి, మండ్ల రామకృష్ణ, తబస్సుం మోసీన్, కో–ఆప్షన్ సభ్యులు కిషన్‌చంద్, రియాజ్ అలీ, జ్యోతి, షాహీన్‌బేగం పాల్గొన్నారు.

క్లుప్తంగా

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

రాజాపూర్: గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం మండల శివారులో జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. అడ్డాకుల మండలం పొన్నకల్ చెందిన తెలుగు సూరి(35) హైదరాబాద్‌లో భార్యాపిల్లలతో కలిసి ప్లంబర్ పని చేస్తుండేవాడు. శనివారం తన సొంత గ్రామం పొన్నకల్ నుంచి తన స్కూటీపై హైదరాబాద్ వెళ్తుండగా రాజాపూర్ శివారులో పెట్రోల్ బంకు ఎదురుగా బండిపై నుంచి కిందపడ్డాడు. ఆ వెంటనే గుర్తు తెలియని వాహనం అతనిపై నుండి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. శరీరం భాగాలన్ని ఛిద్రం అయ్యాయి. విషయం తెలుసుకున్న ఎస్ఐ వెంకట్‌రెడ్డి పరిశీలించి మృతదేహాన్ని జడ్చర్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. భార్య ఊషమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

బావిలో నీళ్లు తాగేందుకు వెళ్లి యువకుడు మృతి

మల్దకల్: నీళ్లు తాగేందుకు వెళ్లిన యువకుడు ఈత రాకపోవడంతో ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడు. ఎస్ఐ కల్యాణ్‌కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన చెందిన బోయ బెక్కు దరేష్ (29) తనకున్న కొద్దిపాటి వ్యవసాయ పొలంలో పంట సాగు చేసుకుంటున్నాడు. రోజులాగే శుక్రవారం పొలానికి వెళ్లి, ఇంటికి వచ్చే క్రమంలో నీళ్లు తాగేందుకు తిమ్మప్పబావి దగ్గరకు వెళ్లాడు. ప్రమాదవశాత్తు అందులో పడిపోయాడు. అతనికి ఈతరాకపోవడంతో మృతి చెందాడన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పూజ దీపం దుస్తులకు తగిలి..

- మంటలు ఎక్కువై మహిళ మృతి

మక్తల్: పూజదీపం దుస్తులకు తగిలి ఒంటికి నిప్పంటుకోవడంతో మహిళ మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని గుడిగండ్లకు చెందిన కుర్వ శివలింగమ్మ(52) ఏడాది నుంచి పక్షవాతం రావడంతో ఇంట్లోనే ఉంది. ఈ క్రమంలో శనివారం ఉదయం గోడ పట్టుకుని వెళ్తున్న సమయంలో పూజ గది వద్ద వెలిగించిన దీపం ఆమె దుస్తులకు తగిలింది. దీంతో ఆమె శరీరానికి మంటలు వ్యాపించడంతో ఇంట్లోనే ఉన్న తమ్ముడు శేఖర్ గమనించి నీళ్లు పోసి మంటలను ఆర్పాడు. ఆమెను చికిత్స కోసం మహబూబ్‌నగర్‌కు తరలించగా సాయంత్రం మృతి చెందింది. మృతురాలి కూమారుడు కుర్వ సిద్ధు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పర్వతాలు తెలిపారు.

బైక్‌ఢీకొని యాచకుడు..

రాజాపూర్: బైక్‌ఢీకొని యాచకుడు మృతి చెందిన ఘటన మండలంలోని ముదిరెడ్డిపల్లి ఎక్స్‌రోడ్డు వద్ద శనివారం చోటు చేసుకుంది. మిడ్జిల్ మండల కేంద్రానికి చెందిన మహబూబ్‌పాష(55)తో పాటు అతని కుమారుడు ఖాజామైద్దీన్ ముదిరెడ్డిపల్లిలో ఇంటింటి వద్ద యాచిస్తూ వారు ఇచ్చిన తీసుకుని తిరుగు ప్రయాణంలో ముదిరెడ్డిపల్లి ఎక్స్‌రోడ్డు దాటుతుండగా జడ్చర్ల వైపు నుంచి రాజాపూర్ వైపు వెళ్తున్న బైక్ బలంగా ఢీకొట్టడంతో తీవ్ర గాయాలపాలై అతడు అక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ వెంకట్‌రెడ్డి తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

భార్యతో గొడవపడి భర్త ఆత్మహత్య


రాములు(ఫైల్)

మహబూబ్‌నగర్ క్రైం: భార్యాభర్తల మధ్య గొడవ కావడంతో మనస్తాపంతో భర్త రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. రైల్వే ఎస్ఐ అక్బర్ తెలిపిన వివరాలు ఇలా.. లక్ష్మీనాయక్‌తండాకు చెందిన విస్లావత్ రాములు(46) శుక్రవారం రాత్రి ఏనుగొండ సమీపంలోని కాచిగూడ నుంచి కర్నూల్ వెళ్తున్న హంద్రీ ఎక్స్‌ప్రెస్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ వ్యవహారంలో భార్యభర్తల గొడవతో ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

కేబుల్ ఆపరేటర్‌పై కేసు నమోదు

గోపాల్‌పేట: కేబుల్ ఆపరేటర్‌పై శనివారం కేసు నమోదైనట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని అనంతపురం చెందిన మల్లేష్‌యాదవ్ ఏదుల, అనంతపురంలో కేబుల్ నెట్‌వర్క్ కొనసాగిస్తున్నాడు. అయితే ఈయన కొంతకాలంగా రెండు సన్ డైరెక్ట్ కనెక్షన్లు తీసుకున్నాడు. వీటి ద్వారా ట్రాన్స్‌మీటర్ ఉపయోగించి రెండు గ్రామాల్లో కేబుల్ ద్వారా టీవీలకు ప్రముఖ మూడు ఛానళ్లను ప్రసారం చేశాడు. సుమారు 300 ఇళ్లకు పైగా కనెక్షన్లు ఉండొచ్చని అంచనా ప్రకారం తెలిపారు. అయితే ఈనెల 2తేదీన కంపెనీ వారు ముంబైలో గమనించారు. నాలుగు రోజులుగా రెండు గ్రామాల్లో వారు పరిశీలించి నిర్ధారణ చేసుకున్నారు. అనంతరం కంపెనీ ఉద్యోగి ఉమర్ బషీర్ షేక్ శనివారం మండల పోలీసులతో పైరసీ, చీటింగ్ చేస్తున్నాడని కేబుల్ షాపును చూపించారు. వారి ఫిర్యాదు మేరకు షాపును సీజ్ చేసి మల్లేష్ యాదవ్‌పై చీటింగ్, పైరసీ కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

జోరుగా పేకాట, కోడి పందేలు


ఎండబెట్ల శివారులో కోడిపందాలు ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు (ఫైల్)

- నాగర్‌కర్నూల్ జిల్లాలో ఏడాదిలో 71మంది పేకాట, 30 మంది కోడిపందెం ఆడిన వారు అరెస్ట్

నాగర్‌కర్నూల్ క్రైం: జిల్లాలో పేకాట, కోడి పందెంలు ఆడి తమ జీవితాలను నాశనం చేసుకోవడంతో పాటు ఆర్థికంగా నష్టపోతున్నారు. నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గాలలోని గ్రామాలు, మండలాల్లో నిత్యం రూ.వేలల్లో చేతులు మారుతున్నాయి. పోలీసులు స్థావరాలపై దాడులు చేసి పలువురిని అరెస్ట్ చేసినా, వారిలో మాత్రం మార్పు రావడం లేదు. జిల్లాలో ఆయా నియోజవర్గాల పరిధిలోని గుట్టలప్రాంతాలలో, జనసంచారం లేని చోట విచ్చలవిడిగా నడుసున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు.

జిల్లాకు వచ్చి మరి..

జిల్లాలో చాలా ప్రాంతాలలో నిర్వహిస్తున్న పేకాట, కోడిపందెంల కోసం ఉమ్మడి జిల్లాతో పాటు సమీప రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ నుంచి చాలామంది వస్తుండటం గమనార్హం. కోడి పందెం, పేకాట ఆడేందుకు వచ్చిన వారికి శిబిరాలను నిర్వహిస్తున్న వారు అధిక వడ్డీకి డబ్బులు ఇస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

101 మంది అరెస్టు

ఈ ఏడాదిలో పేకాటశిబిరాలతో పాటు కోడిపందెల శిబిరాలపై పోలీసులు నిర్వహించిన దాడుల్లో 101 మందిని అరెస్టు చేశారు. పేకాటకు సంబంధించి 9 కేసులు నమోదు చేసి 71 మందిని అరెస్టు చేసి రూ.1,58,660 నగదును స్వాధీనం చేసుకున్నారు. కోడి పందెంకు సంబంధించి రెండు కేసులు నమోదు కాగా 30మందిని అరెస్టు చేసి, రూ.43,440 నగదును స్వాధీనం చేసుకున్నారు.

కఠిన చర్యలు



జిల్లాలో ఎవరైనా పేకాట, కోడి పందెం శిబిరాలను నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. వీటిని కట్టడి చేయడం కోసం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తాం. ఎక్కడైనా వీటిని ఆడుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించండి.

– మనోహర్, ఎస్పీ, నాగర్‌కర్నూల్

ఇటీవల చోటు చేసుకున్న సంఘటనలు

- ఆగస్టు 2 జిల్లా కేంద్రంలోని ఓ లాడ్జీలో పేకాట ఆడుతున్న పలువురిని పోలీసులు పట్టుకున్నారు. రాజకీయ నాయకులతో పాటు కానిస్టేబుల్ ఉండటంతో విచారణ చేసిన ఎస్పీ మనోహర్ అతన్ని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.
- అక్టోబర్ 2న నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని ఎండబెట్ల శివారులో గుట్టల ప్రాంతంలో కోడిపందెం ఆడుతున్న స్థావరంపై పోలీసులు దాడి చేసి పలువురిని అరెస్టు చేయడంతో పాటు నగదును, బైక్‌లను స్వాధీనం స్వాధీనం చేసుకున్నారు.


నాగర్‌కర్నూల్‌లో పట్టుబడిన నగదు, సెల్‌ఫోన్లు (ఫైల్)

గురుకులంలో కొట్టుకున్న విద్యార్థులు

- సెల్‌ఫోన్ ఎత్తుకెళ్లారని ఇద్దరిని చితకబాదిన వైనం
- పాఠశాలలో ఉద్రిక్త వాతావరణం
- తల్లిదండ్రులతో మాట్లాడి సముదాయించిన ఆర్సీఓ


విద్యార్థులతో మాట్లాడుతున్న ఆర్సీఓ వనజ, ప్రిన్సిపాల్ దానం

కల్వకుర్తి టౌన్: గురుకుల పాఠశాలలో ఇంటర్ బైపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు డార్మెటరీలో సెల్‌ఫోన్ పోయిందని గ్రూపుగా ఏర్పడి కొట్టుకున్నారు. శుక్రవారం రాత్రి ఇద్దరు విద్యార్థులపై అనుమానంతో ప్రారంభమైన గొడవ అర్ధరాత్రి దాటిన తర్వాత వారిని రూంలో నుంచి బయటకు తీసుకెళ్లి కొట్టారు. విద్యార్థులు, పాఠశాలలో టీచర్లు తెలిపిన వివరాలిలా.. మున్సిపాలిటీలోని జేపీనగర్ వద్ద సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో ఇంటర్ బైపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులలో ఓ విద్యార్థి తను ఇంటి వద్ద నుంచి తీసుకొచ్చిన సెల్‌ఫోన్ వారం రోజుల క్రితం చోరీకి గురైంది. ఫోన్ తన తోటి మిత్రులలో ఎవరో దొంగలించారని అతను అనుమానంతో ఉన్నాడు. ఇలా అనుమానం పెరిగి పెద్దది కావటంతో, ఆ విద్యార్థి తన తోటి మిత్రుల సాయంతో కల్వకుర్తి పట్టణంలో అంజనం (ఎరుకలి గద్దె) వేయించాడు. అనంతరం శుక్రవారం పాఠశాలకు చేరుకుని, అంజనం వేసిన అతను చెప్పినట్టుగా ఇద్దరు విద్యార్థులను ప్రశ్నించాడు. వారిద్దరూ సెల్‌ఫోన్ చోరీ చేయలేదని, మాకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. దీనితో ఆగ్రహానికి గురైన సెల్‌ఫోన్ పోగట్టుకున్న విద్యార్థి తన తోటి మిత్రులతో కలిసి వారిద్దరిని ఎలాగైనా మందలించాలని చెప్పాడు. రాత్రి భోజనం తర్వాత 8 మంది కలిసి ఆ ఇద్దరిని పాఠశాలలోనే డార్మెటరీ వెనక ఉన్న ఖాళీ స్థలానికి తీసుకెళ్లి మాట్లాడుతున్నారు. రెండు దఫాలుగా మాట్లాడుకున్న తర్వాత ఆ విద్యార్థులు ఇద్దరిని అక్కడే ఉన్న చెట్ల కొమ్మలతో విచక్షణారహితంగా కొట్టారు. దెబ్బలు తిన్న విద్యార్థులు వెంటనే వారి తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వటంతో, వారంతా హుటాహుటిన రాత్రి ఒంటి గంటకు పాఠశాలకు చేరుకున్నారు. విద్యార్థులకు ప్రథమ చికిత్స అందించి, విధులలో ఉన్న వారిని గొడవ గురించి అడిగారు. ఈ విషయంపై డ్యూటీలో ఉన్న పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వటమే గాక, గొడవలతో తమకు ఎలాంటి సంబంధం లేదని బుకాయించారని విద్యార్థుల తల్లిదండ్రులు చెప్పారు.

పాఠశాలలో ఉద్రిక్త వాతావరణం

గురుకుల పాఠశాలలో గొడవతో పూర్తిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఉదయాన్నే పాఠశాలకు చేరుకున్న నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల గురుకులాల అధికారి (ఆర్సీఓ) వనజ విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చించారు. గొడవకు దారితీసిన కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆ సమయంలో డ్యూటీలో ఉన్న సిబ్బందిని పిలిపించి, వారిని ఘూటుగానే మందలించారు.

ప్రిన్సిపాల్ నిర్లక్ష్యమే కారణం

గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న దానం వ్యవహారశైలి నిత్యం ఇలాగే నిర్లక్ష్యంగా ఉంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు. అతని వ్యవహార శైలి సరిగ్గా లేకనే ఇలాంటి గొడవలు అవుతున్నాయని, గతంలోనూ ఇలాంటివి బయటకు పొక్కకుండా చేశారన్నారు. ప్రిన్సిపాల్ పాఠశాలలోనే ఉండాల్సింది పోయి, నిత్యం హైదరాబాద్ నుంచి వస్తున్నారన్నారు. విద్యార్థులు ఎలా ఉంటున్నారు, టీచర్లు ఎలా బోధిస్తున్నారు? డార్మెటరీలో ఎలాంటి సమస్యలు ఉన్నాయన్న విషయాలను అతను కనీసం పట్టించుకోవడం లేదన్నారు. ఇదే విషయమై ఆర్సీఓ వనజను అడగగా, ప్రిన్సిపాల్ తన విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటాడని ఇప్పటికే పలుమార్లు ఉన్నతాధికారులకు నివేదిక అందించానని చెప్పారు. ఇలాంటి ఘటనలు జరిగిన సమయంలో మెమోలు సైతం ఇచ్చానని, అతని వ్యవహార శైలిలో కొంత మార్పు కూడా రాలేదని అన్నారు. ఈ ఘటనపై ప్రిన్సిపాల్‌తో పాటుగా డ్యూటీలో ఉన్న సిబ్బందికి సైతం నోటీసులు ఇచ్చి, లిఖితపూర్వక సమాధానం ఇవ్వాల్సిందిగా ఆదేశాలు ఇస్తానని తెలిపారు.

బీఎస్ఎన్ఎల్ మరింత పటిష్టం

జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): బీఎస్ఎన్ఎల్‌ను మరింత పటిష్టం చేసేందుకు కృషి చేస్తున్నట్లు మహబూబ్‌నగర్ డీజీఎం జీవీ రెడ్డి అన్నారు. బీఎస్ఎన్ఎల్ 23వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా శనివారం కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. చైతన్యకు ప్రథమ, సమిత్‌కు ద్వితీయ, సాత్వికకు తృతీయ బహుమతి లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సంస్థను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఈ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. మొదటి బహుమతికి ఏడాది పాటు, రెండో బహుమతికి ఆరు నెలలు, మూడో బహుమతికి మూడు నెలల పాటు ఇంటర్‌నెట్ ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏజీఎంలు వీరభద్రరావు, శ్రీనివాస్‌రావు, మార్కెటింగ్ టీం రాధిక, సిబ్బంది పాల్గొన్నారు.


విద్యార్థికి బహుమతి అందిస్తున్న డీజీఎం జీవీ రెడ్డి

వేధింపులకు పాల్పడుతున్న ముగ్గురిపై కేసు

గద్వాల క్రైం: వేధింపులకు పాల్పడుతున్న ముగ్గురు యువకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్పీ సృజన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని పలు పాఠశాల, కళా శాలల వద్ద విద్యార్థినులను ప్రేమ పేరుతో వేధింపులకు గురి చేస్తున్నట్లు షీటీం సిబ్బందికి సమాచారం అందిందని తెలిపారు. రాజేష్, చరణ్, సంధ్యానాగరాజుపై కేసు నమోదు చేసిన ట్లు ఆమె పేర్కొన్నారు. ఎవరైనా ఆకతాయి లు వేధింపులకు, దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

దుప్పల్లిలో విషాదం

- 24గంటల వ్యవధిలో తండ్రి, కూతురి మృతి
- ఆర్థిక ఇబ్బందులతో సరైన వైద్యం చేయించుకోలేక..


తిరుమల్‌రావు (ఫైల్)


ప్రత్యూష (ఫైల్)

మదనాపురం: మండలంలోని దుప్పల్లిలో తండ్రి, కూతురి మరణం తీవ్ర విషాదం నింపింది. సకాలంలో సరైన వైద్యం చేయించుకోలేక 24గంటల వ్యవధిలో ఇరువురు మృతి చెందడం ప్రతి ఒక్కరిని కంటతడి పెట్టించింది. వివరాల్లోకి వెళ్తే.. దుప్పల్లి ఎస్సీకాలనీకి చెందిన తిరుమల్‌రావు (50) పూరి గుడిసెలో భార్య, ఇద్దరు కూతుళ్లతో కలిసి జీవనం సాగించేవాడు. కొంతకాలంగా అతడు అనారోగ్యానికి గురి కావడంతో భార్య కుర్మమ్మ కూలీ పనులు చేసి కుటుంబాన్ని పోషిస్తోంది. ఈ క్రమంలో పెద్ద కూతురు ప్రత్యూషను పక్కింట్లో నివాసముండే బాలరాజుకు ఇచ్చి వివాహం చేశారు. కొన్ని రోజులుగా తిరుమల్‌రావు తీవ్ర అనారోగ్యానికి గురికావడం.. ఆర్థిక సమస్యలతో సరైన వైద్యం చేయించుకోక ఇంట్లో మంచానికే పరిమితమై శుక్రవారం మృతి చెందాడు.

కాన్పు నిమిత్తం ఆస్పత్రికి వెళ్లి కూతురు..

తిరుమల్‌రావు కూతురు ప్రత్యూష (20) కాన్పు నిమిత్తం ఈనెల 3న వనపర్తి ఎంసీహెచ్‌కు వెళ్లింది. అక్కడ ఆమెకు సాధారణ కాన్పు కాకపోవడంతో డాక్టర్లు ఆపరేషన్ చేశారు. కూతురు జన్మించింది. మరుసటి రోజు ప్రత్యూష ఆరోగ్య పరిస్థితి క్షీణించి శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా మారింది. అక్కడి వైద్యుల సూచన మేరకు ఆమెను మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి కుటుంబసభ్యులు తరలించారు. అక్కడ పరిస్థితి అనుకూలించకపోవడంతో అదే రోజు రాత్రి హైదరాబాద్ గాంధీ ఆస్పత్రికి రెఫర్ చేశారు. రెండు రోజుల పాటు చికిత్స పొందిన ప్రత్యూష.. శనివారం తెల్లవారుజామున మరణించింది. ఒకే ఇంట్లో తండ్రి, కూతురు మరణించడంతో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల రోధనలు అందరినీ కలిచివేశాయి. ఆర్థిక సమస్యలు లేకుంటే ఇద్దరు బతికేవాళ్లని గ్రామస్తులు పేర్కొంటున్నారు. కడు పేదరికంతో కొట్టుమిట్టాడుతున్న కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలని కోరుతున్నారు.

రైలుకింద పడి యువకుడి ఆత్మహత్య

- జూదానికి బానిసయ్యాయనని మెసేజ్
- అప్పులు తీర్చలేకపోతున్నానని ఆవేదన

జడ్చర్ల టౌన్: పట్టణంలోని శ్రీనివాసనగర్‌లో ఉంటున్న సతీష్ (24) శనివారం సాయంత్రం కాలనీసమీపంలోని రైల్వేట్రాక్‌పై రైలుకింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అప్పుల బాధ, జూదానికి బానిసై ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు స్నేహితుడు గణేష్‌కు మెసేజ్ పెట్టాడు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా.. తూర్పు గోదావరి జిల్లా చిన్నవంగలపాడు చెందిన సతీష్ పోలేపల్లి ఫార్మా సెజ్‌లోని ఓ కంపెనీలో పనిచేస్తూ పట్టణంలోని శ్రీనివాసనగర్ కాలనీలో మరో ముగ్గురితో కలసి అద్దెకు నివాసం ఉంటున్నాడు. శనివారం సాయంత్రం 6గంటలు దాటాక తోటి స్నేహితుడికి వాట్సాప్ మెసేజ్‌పెట్టాడు. 'తన మృతదేహం రైలుపట్టాలపై ఉంటుందని, తీసుకుని ఎలాగైనా ఇంటికి చేర్చాలని, డబ్బులు లేకుంటే ఏమి చేయలేమని, తనకు బ్యాంకులో కొంత అప్పు ఉందని, అదికాకుండా బయట రూ.40వేల అప్పు ఉందని మెసేజ్‌లో పొందుపర్చాడు. తాను జూదానికి బానిసైనట్లుగా అందులోనుంచి బయటకు రాలేకపోతున్నానని, అప్పులు తీర్చేమార్గం లేకుండా పోయిందని తెలిపాడు. తాను ఏమి చేయలేనని, తల్లిదండ్రులకు అండగా ఉండి సోదరి పెళ్లి చేయాలనుకున్నా చేయలేదని, తనవల్ల ఎవరికీ లాభం లేదని, అమ్మానాన్నలతో మాట్లాడాలని ఉన్నా మాట్లాడలేకపోతున్నానని, మన్నించమని వేడుకున్నాడు. సోదరి ఎప్పుడు అడిగితే అప్పుడు డబ్బులిచ్చేదని, అయినా పెళ్లి చేసి అండగా ఉండాల్సిన వాడిని ఏం చేయలేకపోతున్నానని, తనకు మనోధైర్యం ఇచ్చేవారు లేరని తెలిపాడు. తన చావుకు ఎవరూ కారణం కాదని పేర్కొన్నాడు. మెసేజ్ చూసిన గణేష్‌తో పాటు ఇంటి యజమాని ప్రకాష్ మరికొందరు కలిసి రైలుపట్టాలపై వెతకగా మృతదేహం లభించింది. దీంతో విషయాన్ని అతడి బావ ప్రసాద్‌కు తెలియజేశారు. జడ్చర్లలోనే నివాసం ఉంటున్న అతడు ఘటనా స్థలానికి చేరుకుని స్థానిక రైల్వే స్టేషన్‌మాస్టర్‌కు సమాచారం అందించారు. హెడ్‌కానిస్టేబుల్ కృష్ణ అక్కడికి చేరుకుని పంచనామా నిర్వహించి రాత్రి మృతదేహాన్ని బాదేపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

జూరాలకు 6వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

ధరూరు: ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఎగువ నుంచి వస్తున్న ఇన్‌ఫ్లో స్వల్పంగా పెరిగినట్లు పీజేపీ అధికారులు తెలిపారు. శనివారం రాత్రి 7 గంటల వరకు ప్రాజెక్టుకు 6వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చింది. ఆవిరి రూపంలో 95, నెట్టెంపాడు ఎత్తిపోతలకు 750, భీమా లిఫ్టు–1కు 650, కోయిల్‌సాగర్‌కు 315, ఎడమ కాల్వకు 1,250, కుడి కాల్వకు 731, ఆర్డీఎస్ లింకు కెనాల్‌కు 150, సమాంతర కాల్వకు 900, భీమా లిఫ్టు–2కు 750 క్యూసెక్కులు ప్రాజెక్టు నుంచి మొత్తం 4,691 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 9.657 టీఎంసీలు కాగా, ప్రస్తుతం ప్రాజెక్టులో 9.521 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

మదనాపురం: మండలంలోని రామన్‌పాడు జలాశయం లో శనివారం పూర్తిస్థాయి నీటిమట్టం 1,021 అడుగులకు వచ్చి చేరింది.

శ్రీశైలంలో 854.8 అడుగుల నీటిమట్టం

దోమలపెంట: శ్రీశైలం జలాశయంలో శనివారం 854.8 అడుగుల వద్ద 91.4 టీఎంసీల నీటి నిల్వ ఉంది. భూగర్భ కేంద్రంలో విద్యుదుత్పత్తి చేస్తూ 33,549 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు వదులుతున్నారు. 24 గంటల వ్యవధిలో పోతిరెడ్డిపాడు ద్వారా 1,417, మల్యాల ఎత్తిపోతల నుంచి హెచ్ఎన్ఎస్ఎస్‌కు 1,688, రేగుమాన్‌గడ్డ నుంచి ఎంజీకేఎల్ఐకు 2,400 క్యూసెక్కుల నీటిని వదిలారు. భూగర్భ కేంద్రంలో 6.605 మిలియన్ యూనిట్లు ఉత్పత్తి చేసి 13,210 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు వదిలారు. జలాశయంలో 138 క్యూసెక్కుల నీరు ఆవిరైంది.

తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ మొక్కలు పెంచాలి


మాట్లాడుతున్న ఏడీఆర్ మల్లారెడ్డి

బిజినేపల్లి: ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ మొక్కలు పెంచాలని పాలెం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఏడీఆర్ డా.మల్లారెడ్డి సూచించారు. శనివారం మండలంలోని గుడ్లనర్వలో అధిక సాంద్రతలో పత్తి సాగు యాజమాన్యంపై క్షేత్ర దినోత్సవం పాలెం కేవీకే ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఏడీఆర్ మాట్లాడుతూ తక్కువ విస్తీర్ణంలో పత్తి మొక్కలు ఎక్కువగా పెంచడం వలన పంటకాలం తగ్గడమే కాకుండా ఒకేసారి పంటకోతను కూడా చేసుకోవచ్చన్నారు. రైతులు శాస్త్రవేత్తల సూచనలు, సలహాలు పాటించి అధిక దిగుబడులు సాదించాలన్నారు. కార్యక్రమంలో పాలెం కేవీకే సమన్వయకర్త డా.ప్రభాకర్‌రెడ్డి, శాస్త్రవేత్త శైల, పీఆర్‌ఐడీఎస్ సొసైటీ ప్రతినిధులు ప్రశాంతి, నర్సింహ, ఆయా జిల్లాల రైతులు పాల్గొన్నారు.

పత్తిలో పిండినల్లి


పత్తి పంటకు ఆశించిన పిండి నల్లి తెగుళ్లు

పాడి-పంట

అధికారి సలహా: సక్రియనాయక్, ఏడీఏ, అలంపూర్

అలంపూర్: పత్తి పంటల్లో ఆశించే చీడపీడల్లో పిండి నల్లి ప్రధానమైంది. పత్తి పంటను ఆశించిన పిండినల్లిని ఆదిలోనే నివారించకపోతే పంటకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందని వ్యవసాయ శాఖ ఏడీఏ సక్రియ నాయక్ రైతులకు సూచించారు. పత్తిని ఆశించే పిండినల్లి నివారణ చర్యలను రైతులకు వివరించారు.

పిండినల్లి వివరాలు..

ప్రస్తుతం సాగు చేసిన పత్తి పంటలో అక్కడక్కడ పిండినల్లి ఆశించే అవకాశం ఉంటుంది. పిండినల్లి ఆశిస్తే కొమ్మల ఆకుల్లోన్ని రసాన్ని పీల్చేస్తోంది. దీంతో దిగుబడి తగ్గి భారీ నష్టాలను చవి చూడాల్సి వస్తుంది.

పిండినల్లి ఆశించే విధానం..

వాతావరణం పొడిగా ఉండటం, ఉష్ణోగ్రత అధికంగా ఉండడం వల్ల నీరు ఇంకని భూముల్లో పంట సాగు చేయడం వల్ల పిండినల్లి సులభంగా ఆశిస్తోంది. పొలం చూట్టు వయ్యారి భామ, తుత్తర బెండ, గడ్డి చామంతి కలుపు మొక్కలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పురుగు ఉధృతి అధికంగా కనిపిస్తుంది. పిండినల్లి పురుగుకు అధిక సంతానం ఉత్పత్తి చేసే గుణం ఉండటం వల్ల త్వరితగతిన వృద్ధి చెందుతాయి. పత్తి పండించే పొలాల్లో ఈ పురుగును సంహరించే మిత్ర పురులుగు లేకపోవడం వల్ల కూడా పురుగు ఉధృతికి కారణం.

నివారణ..

ఈ పురుగు నివారణకు నువాన్ అనే మందును 1.5 మీ.లీటర్లతో పాటు ప్రొఫినోఫాస్ 1మీ.లీటరు నీటిలో కలిపి పురుగు ఆశించిన వెంటనే పిచికారీ చేయాలి. దీని ద్వారా పిండినల్లిని సమర్థవంతంగా ఆరికట్ట వచ్చు.

నష్టపరిచే విధానం..

పిండినల్లి పురుగుల చర్మం సున్నితంగా తెల్లగా ఉండి, మైనపు లాంటి పదార్థంతో కప్పబడి ఉంటుంది. తల్లి, పిల్ల పురుగులు గుంపులు గుంపులుగా ఆకుల అడుగు భాగం, కాండం లేత ఆకులపై, పిందెలపై చేరి రసం పీల్చడం ప్రారంభిస్తాయి. దీంతో ఈ భాగాలు రాలిపోతాయి. చెట్టు పెరుగుదల నిలిచిపోతుంది. కాయలు సరిగ్గా విచ్చుకోవు. విచ్చుకోన్న కాయల్లో గింజ నాణ్యత తగ్గుతుంది. ఈ పురుగులు తేనేలాంటి జిగురు పదార్థాన్ని విసర్జించడంతో మసి తెగులు వృద్ధి చెందుతుంది. దీంతో కిరణ జన్య సంయోగక క్రియ జరగక కొమ్మలు వాడిపోయి వేలాడతాయి. గండు చీమలు ఎక్కువగా ఆశిస్తాయి. ఈ పురుగులు ఆశించిన ప్రదేశాల్లో ఉన్న తేనేలాంటి పదార్థాన్ని తినడానికి గండు చీమలు తిరగడంతో కొమ్మలు ఎండిపోయి మొక్కలు నశిస్తాయి.

కారు ఢీకొని మహిళ మృతి

బాలానగర్: రోడ్డు దాటుతున్న మహిళను కారు ఢీకొనడంతో మహిళ మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన వడ్డె నిర్మల (35) జాతీయ రహదారిని దాటుతుండగా హైదరాబాద్ వైపు నుంచి కర్నూల్ వైపుగా వెళ్తున్న కారు ఢీకొంది. ఆమెకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలిసిన గ్రామస్తులు అంబులెన్స్‌లో షాద్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

సాక్షి పెళ్ళిచూపులు

ఆదివారం 8-10-2023

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



రజక/కట్న ప్రసక్తి లేదు/M.Tech, IIT/ C.Govt.సైంటిస్ట్/ఇస్రో/1.25 Lakhs. PM /6'ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9618008271 [HA-14785]

గౌడ/ M.Tech / C.Govt. సైంటిస్ట్/ DRDO /85000/-PM / 5'11"ఎత్తు /29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9618007652 [HA-14785]

ముదిరాజ్/కట్న ప్రసక్తి లేదు/B.Tech/ Govt.AE/మున్సిపల్ Dept/10 Lakhs. PA/ 5'10"ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9618007652 [HA-14785]

యాదవ/ B.Tech / Govt.Jr. Asst./ 50,000/-PM / 5'9"ఎత్తు / 30 సం॥ల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9963757612 [HA-14785]

కాపు/B.Tech / C.Govt. సైంటిస్ట్/ ఇస్రో/ 1,50,000/-PM / 5'8"ఎత్తు/ 30 సం॥ల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9618579861 [HA-14785]

హిందూ మాదిగ/ B.Tech / Govt. డిప్యూటీ మేనేజర్ /SBI/ 60,000/-PM/ 5'8"ఎత్తు/29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 7032058695 [HA-14785]

రెడ్డి/ఆస్ట్రేలియా 28. *సాఫ్ట్‌వేర్, దేశ, విదేశీ Matches. *డివోర్స్ 40. *రెడ్డి డాక్టర్స్, బిజినెస్, NRI, రిచ్ వాళ్ళు ఉన్నారు. WhatsApp for రిజిస్ట్రేషన్ 9392023911 [HA-11788]

కమ్మ/48y/5'9"/Business/ 2 లక్షలు నెలకు/ 100 Cr ప్రాపర్టీ కల్గిన వరుడికి వధువు కావలెను. కుల ప్రసక్తిలేదు. Ph: 8897213126, 7396608019 [H-793406]

రెడ్డి/40y/5'10"/ G. Employ/ 80 వేలు నెలకు/5 Cr ప్రాపర్టీ/Divorce/ పిల్లలులేని వరుడికి అందమైన Degree చదివిన G. Employee / Private Employee వధువు కావలెను. డైరెక్ట్. Ph: 8019468462, 8897213126 [H-793406]

కాపు/33y/5'8"/ సాఫ్ట్‌వేర్/42,000/-M (HYD) కు తగిన వధువు కావలెను. Ph: 9014477788, (W) 8179496129 [HA-30154]

26/5'8", MBA, GENPACT లో పనిచేస్తున్న జొన్నలగడ్డ శ్రీకరికి వైదికి బ్రాహ్మణ కులములో వధువు కావలెను. Ph: 9701060771 [HA-29668]

గౌడ 30/5'10" SWE JOB 30-L P/A WELL SETTLED OWN HOUSE / LANDS గల వరుడికి తగిన వధువు కావలెను: 6281925716 [HA-11789]

గంగపుత్ర (బెస్త) 30/5'9" B.TECH IIT MBA SWE JOB TCS 20-L P/A WELL SETTLED వరుడికి తగిన వధువు కావలెను. ఫోన్: 6301621607 [HA-11789]

SC మాల & క్రిస్టియన్/M.Tech (EEE)/ Govt.AEE/ట్రాన్స్‌కో/14 Lakhs. PA/5'8" ఎత్తు/28 సం॥ల వరునికి వధువు కావలెను. కట్న ప్రసక్తి లేదు. Ph: 9676995093 [HA-14788]

బ్రాహ్మణ/2వ పెళ్లి/గుడ్ లుకింగ్ & ఫ్యామిలీ / 45/5'10"/MBA, BE/SWE/5L PM/Hyd/ కోట్ల ఆస్తి వరునికి 1st మ్యారేజ్ బ్రాహ్మణ వధువు కావలెను. Ph: 8367619529, 9515349877 [HA-14788]

లేట్ మ్యారేజ్ 50 yrs/Hyd/ వెల్ సెటిల్డ్ వరుడునకు ఇంటర్ క్యాస్ట్ లేట్ వధువు కావలెను. సంప్రదించండి: ఫోన్ : 9618050335 [H-788692]

కుల ప్రసక్తి లేదు/ 5'9"/B.Tech/MBA/ 30yrs in Hyd, 15Cr ఆస్తి గల ఉన్నత కుటుంబానికి. ఆర్యవైశ్య వరునికి సంప్రదాయమైన, సరి అగు అందమైన వధువు కావలెను. Ph: 9032006001 [HA-11792]

ఆర్యవైశ్య/ 46yrs/5'.5"/ బిజినెస్, జాబ్, 30Cr స్థిరాస్తి గల ఏకైక అబ్బాయికి అందమైన అమ్మాయి కావలెను. (డైరెక్ట్ కాంటాక్ట్, నో బ్రోకర్స్), 9182161015, 7680872085. [T-2232]

కాపు, CNB, 31, 5'9", M.Tech, 200 Cr. ఆస్తి, సొంత వ్యాపారం గల అందమైన వరునకు Any PG డాక్టర్ / Any PG ఇంజినీర్ వధువుగా కావలెను. డైరెక్ట్. 96429 57888 [B-788038]

కుల ప్రసక్తి లేదు. రిచ్, డైవర్స్డ్, 33Y, 5.8, MBBS, MD డాక్టర్ @ Own హాస్పిటల్ Hyd / 70 లక్షలు PM / వరుడుకి డాక్టర్ వధువు కావలెను. 78939 71953 [B-1206208]

★

బ్రాహ్మణ వరుడు/43y/ డిగ్రీ/SWE/ 6L per year, Hyd, 2nd మ్యారేజ్ గల వరుడికి 35-40y ఇంటర్ మధ్యతరగతి బ్రాహ్మణ సాంప్రదాయ కుటుంబం గల వధువు కావలెను. డైరెక్ట్. Ph: 9290758336 [H-793362]

బ్రాహ్మణ: 54 Yrs / 5'5" ఫేర్ కలర్ వరుడికి లేట్ మ్యారేజ్, కుల పట్టింపులు లేవు. Govt జాబ్. నెలకు 1 లక్ష సాలరీ. సొంత ఇల్లు గల వరుడికి 1వ, 2వ వధువు కావలెను. రాధ–7730883543, 7095392432. [W-189187]

పద్మశాలి: 54 Yrs / 5'5", విడో వరుడు, Govt జాబ్ (హెల్త్) నెలకు సాలరీ 1 లక్ష గల వరుడికి విడో, డైవర్స్ వధువు కావలెను. రాధ – 7730883543, 7095392432. [W-189187]

CNB Age:25, Ht: 5'5" B.com ప్రాపర్టీ 50cr well settled వధువుకు కుల ప్రసక్తి లేని వరుడు కావలెను. ఫోన్: 9182772639 [H-788692]

No Caste Bar/1వ, 2వ 1కోటి నుండి 100 కోట్ల ప్రాపర్టీ గల వధువులు కలరు. వారికి తగిన వరులు కావలెను. ఇల్లరికం OK. త్వరగా చూసుకునే వారి కోసం మాత్రమే. Ph: 7794960803 [H-793463]

క్రిస్టియన్ మాల/ఏకైక కుమార్తె/B.Tech/ C.Govt. బ్యాంక్ P.O/SBI / 49000/-PM/ 5'5" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9966760501 [HA-14785]

వడ్డెర/ B.Tech /C.Govt.స్టెనోగ్రాఫర్/ రైల్వే/45000/-PM/5'5"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618008271 [HA-14785]

SC మాల/B.Tech/Govt.Asst. ఇంజనీర్ /ట్రాన్స్‌కో/70,000/-PM/ 5'4"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8341650195 [HA-14785]

SC మాల/BE/C.Govt.టెక్నికల్ ఇంజనీర్ /DRDO/ 50,000/-PM/ 5'3"ఎత్తు/27 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8897389698 [HA-14785]

Divorce 36, 38, 45, 51 years. *విడోస్ 46, 48, 51 years. *హై/రిచ్ రెడ్డి 51. *Whatsapp 6304826162 * తోడు / పార్టనర్ కోసం. (Confidential, Trusted సర్వీస్). [HA-11788]

రెడ్డి/విడో/కుల, మత, ఆస్తి ప్రసక్తిలేదు/ A: 30, Qly: డిగ్రీ/ బిజినెస్‌లు కలిగిన అందమైన వధువుకి 1st or 2nd మ్యారేజ్ వరుడు కావలెను (ఇల్లరికం Ok). Ph: 9515673252 [HA-11788]

రజక/కట్న ప్రసక్తిలేదు/33/5'4"/ B.Tech/ C.Govt. ట్యాక్స్ ఆఫీసర్/ ఇన్‌కమ్‌ట్యాక్స్ Dept./60,000/-pm గల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 7013449343 [HA-11788]


రెడ్డి/60 yrs/ 5'4", సొంత ఇల్లు, రెంట్స్, పెన్షన్, 10 ఎకరాల పంట పొలం గల వధువుకు కుల పట్టింపులేని వరుడు కావలెను. Ph: 7730088968 [HA-11788]

Vysyas/ 48y/5'4"/G. Employee/ 60 వేలు నెలకు/Own House/ 2 Cr ప్రాపర్టీ పిల్లలు లేని వధువుకు వరుడు కావలెను. కుల ప్రసక్తిలేదు. Ph: 8019484384, 7396608019 [H-793406]

కమ్మ/38y/5'6"/ బిజినెస్/ 80 వేలు నెలకు/ 6 కోట్ల ప్రాపర్టీ కల్గిన Widow వధువుకి వరుడు కావలెను. కుల ప్రసక్తిలేదు. Ph: 7396608019, 8019484384 [H-793406]

రెడ్డి/30y/5'5" / Degree/ Employee/50K pm/ వధువుకు/IT/ G. Employee/ Business/ Well Settled వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. Ph: 8897213126, 7396608019 [H-793406]

వరుడు కావలెను



2వ పెళ్లి 35 Ys Govt ఎంప్లాయ్, 1,75,000/- (pm) కోట్ల ప్రాపర్టీ కలిగి బాగా స్థిరపడి కుల ప్రసక్తి లేని అందమైన వధువుకు వరుడు కావలెను (పిల్లలు ఉన్నా OK) సంప్ర: 7386550413 [H-788692]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి Citizen, BS, 28, 6', Microsoft, 200 K, USA, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Dallas, BE, MS, 31, 5' 11", Cloud & Developer, 180 K, H1. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MS, MBA, 30, 6' 1", Deloitte, 180 K, H1, 10 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి CA, 28, 6' 2", Associate, 15 L P/A, 10 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి Citizen, BS, 24, 5' 10", Data Analyst, 25 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 29, 5' 6", PG Doctor, Hyderabad, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBA, 27, 5' 7", Deloitte, 10 L P/A, Hyd, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 26, 5' 2", Qualcomm, 120 K, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

AVINASH REDDY MARRIAGES

రెడ్డి Texas, USA, BE, MS, 25, 5'4", Rich Family, Fair & Slim వధువుకి వరుడు కావలెను.

690, Road No.3, Banjara Hills, (TV 9 : Opp Colony) Hyderabad
www.avinashreddy.com

98480 11818, 93933 11818

రెడ్డి Business, MBA, 29, 5' 11", Hyd, Rich Family, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Detroit, BE, MS, 27, 5' 10", 105 K, 30 Crores, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 30, 5' 10", 22 L P/A, Rich, Hyderabad, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Pittsburgh, M Tech (IIIT), MS, 30, 6' 2", Sr Engineer, H1. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Citizen, Residency Doctor, 28, 5' 7", 25 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Dallas, BE, MS, 29, 5' 4", SWE, 72 K, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 28, 5' 2", Sr Consultant, 12 L P/A, 7 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, BE, 32, 5' 4", SWE, 11 L P/A, 10 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER

FC / విడో /58y/5'4"/Very Fair/ పెన్షనర్/ సొంత ఇల్లు/ రెంట్స్/ వ్యవసాయ భూములు ఏలాంటి బంధీలేని వెల్‌సెటిల్డ్ ఒంటరి వధువుకు వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తిలేదు. Ph: 9676949745 [H-793363]

వైశ్య/55y/5'4"/ విడో/ సెంట్రల్ గవర్నమెంట్ జాబ్/80,000/- pm/ 2 సొంత ఇల్లులు ఆంధ్రాలో పొలాలు యాక్సిడెంట్‌లో ఫ్యామిలీని కోల్పోయిన వధువుకి వరుడు కావలెను. Ph: 7780355650 [H-793363]

కమ్మ/విడో/58y/5'5"/ V.Fair/ Govt. Teacher/ బిజినెస్/ సొంత ఇల్లు & రెంట్స్/ 25 ఎకరాల పొలం/2 L /pm గల సాంప్రదాయ వధువుకు వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తిలేదు. Ph: 7287079096 [H-793363]

బ్రాహ్మణ/ విడో/ 56y / తెల్లని ఛాయ/ Pensioner 2 ఇల్లులు/సాంప్రదాయ కుటుంబానికి చెందిన వధువుకు స్నేహ స్వభావం గల వరుడు కావలెను. కుల ప్రసక్తిలేదు. Ph: 9121509718 [H-793363]

రెడ్డి/60y/ విడో/ పెన్షనర్/ ఆంధ్రలో వ్యవసాయ భూములు మరియు Hydలో సొంత కమర్షియల్ కాంప్లెక్స్‌పై మంచి ఆదాయం కలిగిన వధువుకు కుల, ఆస్తి పట్టింపులేని ఇల్లరికం వరుడు కావలెను. Ph: 9542445581 [H-793363]

CNB IInd Match కాపు 42/5'4 సెంట్రల్ Govt JOB 10-L P/A OWN HOUSE అందమైన వధువుకు అర్థము చేసుకునే వరుడు కావలెను. ఫోన్: 7702195227 [HA-11789]

మాదిగ 27/5'4 B.TECH Govt JOB. 12-L P/A (OWN HOUSE) కలదు WELL SETTLED అందమైన వధువుకు వరుడు కావలెను.ఫోన్: 9581616774 [HA-11789]

2వ పెళ్లి: కాపు./48Y, Govt.ఎంప్లాయి, 75000/-PM, సొంత ఇల్లు, 40,000/- రెంట్స్ గల వధువుకు వరుడు కావలెను. కుల పట్టింపు లేదు. Ph: 8340059430 [HA-14788]

క్రిస్టియన్/2వ పెళ్లి/కుల ప్రసక్తి లేదు/M.Sc, B.Ed/Govt. స్కూల్ టీచర్/50,000/-PM/ 5'4" ఎత్తు/39 సం॥ల పిల్లలు లేని అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9550650024 [HA-14788]

ఆర్యవైశ్య/22y & 23y&25y&27y&28y& 29y&31y& 33y&35y&37y& 39Y&40y&42y&44y&46y& 48y& 49y & 51y& 53y& 54y& 55y & 57y& 58y& 59y.జి.సుబ్రహ్మ గుప్తా "మా సేవా" (Since: 1998) Ph/WA: 9391937789 [HA-14788]

మున్నూరు కాపు/విడో/52/5'3" / డిగ్రీ/ Govt. జాబ్/ఎడ్యుకేషన్ Dept/1 Lakh.PM తెలంగాణ/Any Govt. బిజినెస్, జాబ్ వెల్ సెటిల్డ్ వరుడు కావలెను. Ph: 7036964474 [HA-14788]

బ్రాహ్మణ/33yrs/5'2"/ఇంటర్ * 29yrs/ 5'4"/ డిగ్రీ *25yrs/5'2"/MBA వధువులకు వరులు కావలెను/రిటైర్/Pvt, Govt. జాబ్ & పురోహితం అయినా OK. Ph: 6304338432 [HA-14788]

కాపు, బలిజ/34, 5'2", 2nd మ్యారేజ్ ఫెయిర్, B.టెక్, 100Cr. ప్రాపర్టీ సాంప్రదాయ వధువుకి India/Abroad బిజినెస్ వెల్ సెటిల్డ్ వరుడు కావలెను. Ph: 7036964474 [HA-14788]

రెడ్డి/విడో/ 27y/ 5'6"/ BBA/ కోట్ల ప్రాపర్టీ గల పిల్లలు లేని వధువుకి తగిన వరుడు కావలెను. Ph:9553652167 [HA-793505]

కుల ప్రసక్తి లేదు/విడో/47y/ ఎంప్లాయిమెంట్ & పబ్లిక్ రిలేషన్ (Dept) 1L P/m/ Own House/ 25 ఎ॥ ల్యాండ్ కోట్ల ప్రాపర్టీ గల ఆర్థికంగా స్థిరపడిన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 8019641527 [HA-793505]

కాపు/లేట్ మ్యారేజ్/33y/5'5/MBA/11 LP/A/Own House, ల్యాండ్స్, కోట్ల ప్రాపర్టీ గల వధువుకు తగిన వరుడు కావలెను (1వ, 2వ OK) Ph:6309344166 [HA-793505]

రెడ్డి/విడో/55y/Fair/Own House (Rents), Business /1. పాప U.S.A సెటిల్డ్/Well Settled/ఏ భారం బంధీలని అందమైన ఏకైక వధువుకు FC/BC వరుడు కావలెను (సపోర్ట్ ఉండును) ఫోన్: 8519803423 [HA-793505]

రెడ్డి/ డైవర్సీ/ 30y/5'4"/ B.Tech/ 2LP/m/కోట్ల ప్రాపర్టీ గల వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 9848226983 [HA-793505]

రెడ్డి 2వ పెళ్లి 45yrs/B.Tech/Govt ఆఫీసర్ ఎలక్ట్రిసిటీ Dept (DE) 3 లక్షలు (pm) పిల్లలు లేని సొంత ఇల్లు +కార్ ఏ బాధర బందీలేని V. ఫెయిర్‌వెల్ సెటిల్డ్ వధువుకి వరుడు కావలెను. సంప్ర: 8841454870 [H-788692]

రెడ్డి/53y/రెండవపెళ్లి/విడో Govt Job / పిల్లలు లేరు/ సొంత ఇల్లులు/రెంట్స్ మంచి ఆస్తి గల వధువుకి వరుడు కావలెను. (అర్జెంట్) (ఇల్లరికం OK) (నో బ్రోకర్స్). ఫోన్: 7799088500, 7386660643 [HA-793463]

బ్రాహ్మణ/24/5'3"/B.Sc "27/5'4"/MBA "30/5'3"/ B.Sc "27/5'2"/ఇంటర్ "32/5'2"/ ఇంటర్ వధువులకు వరులు కావలెను. జాబ్/ బిజినెస్/పురోహితులకు మ్యారేజ్ త్వరగా కుదుర్చబడును. Ph: 7842635086 [HA-14788]

కుల, ఆస్తి పట్టింపులేదు/బిజినెస్, జాబ్, 2L pm, 6 కోట్ల ప్రాపర్టీ అందమైన వధువుకి 1, 2వ వరుడు కావలెను. ముఖాముఖి కల్పించబడును. ఇల్లరికం Ok. ఖచ్చితంగా కుదుర్చబడును. Ph: 9704477206 [H-793456]

ఆదర్శవంతమైన ఆధ్యాత్మికమైన కాపు వరుడు కావలెను. అందమైన విద్యావంతురాలైన ఐశ్వర్యవంతురాలైన 26 సం॥ విశాఖపట్నం మూగ వధువుకి. Cell: 7032375388, 8341014640 [S-771189]

కమ్మ/31/ ఇంటర్/కమ్మ/33 లేట్ మ్యారేజ్ వధువులకు సాంప్రదాయ కుటుంబం గల కమ్మ వరులు కావలెను. సంప్రదించండి: 89855 87754. [L-798829]

★

పద్మశాలి: 25 Yrs / 5'4", ఫేర్ కలర్, B.Pharmacy చదివిన వధువుకి తగిన వరుడు కావలెను. సంప్రదించండి: రాధ – 7730883543, 7095392432. [W-189187]

పద్మశాలి: 26 Yrs / 5'5", ఫేర్ కలర్, B.Tech, డైవర్సీ వధువు, వెల్ సెటిల్ గల వధువుకి 1వ, 2వ వరుడు కావలెను. సంప్రదించండి: రాధ – 7730883543, 7095392432. [W-189187]

వేదికలు



కాపు 30y 70K, వరునికి క్రిస్టియన్ కాపు అమ్మాయి కా" 28y అమ్మాయికి క్రిస్టియన్ కాపు వరుడు కా" 27y కాపు క్రిస్టియన్ అమ్మాయికి కాపు వరుడు కా" Ph: 9063855739 [H-788692]

ఫాస్ట్ సెటిల్‌మెంట్. కుల పట్టింపులేని అన్ని కులముల వారికి 1st, 2nd సంబంధములు చూడబడును. Pvt, SWE, Govt, AP+TS సంబంధములు చూడబడును. ఫోన్: 8897091964 [HA-11789]

ఫ్రీ రిజిస్ట్రేషన్ కాపు, మున్నూరు కాపు, రెడ్డి, కమ్మ, గౌడ, ముదిరాజ్ & ఇతర కులాల 1వ, 2వ, లేటు, డాక్టర్స్, ఇంజినీర్స్, SWE, GOvt, Pvt, NRI సంబంధాల ఫాస్ట్ సెటిల్మెంట్ సంప్ర. Ph: 9247217621 [HA-14788]

నూర్‌బాషా ముస్లిం (దూదేకుల) ఆంధ్ర, తెలంగాణ, దేశ, విదేశాలలో జాబ్‌చేయు 1వ, 2వ, డైవర్స్, SWE, డాక్టర్స్, బిజినెస్, Banking, Govt, Pvt వధూవరుల సంబంధాలకై సంప్ర: 9948820402 [HA-793463]

సెకండ్ మ్యారేజ్‌లకు మాత్రమే అన్ని కులాల వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. సంప్ర: 8688006130/ 8555980066 [HA-793463]

మాల, మాదిగ స్పెషల్ : IAS, IPS, IFS, IRS, గ్రూప్-I, II, PG, డాక్టర్స్, బ్యాంక్ PO, Govt. ఆఫీసర్స్, USA, UK, Ph : 73969 15712 (A). [M-10275]

శుభమస్తు మ్యారేజ్ బ్యూరో TM/ Est : 1995, గౌడ, ఈడిగ, శెట్టి బలిజ, 1st/ 2nd దేశ/విదేశ సంబంధాలకై సం॥ S.రాములు గౌడ్, లింగాల కాంప్లెక్స్, DSNR, Hyd. వ్యవస్థాపకురాలు: స్వర్గీయ S.శారదాగౌడ్, Ph: 8790690309 [H-788919]

ధృవ మ్యారేజెస్. అన్ని కులాల వారికి 1/2/విడో/డైవర్స్ తగిన సంబంధాలు చూడబడును. 22 నుండి 60 సం॥ వారికి. 9949395407 [H-189422]

ఫ్రీ రిజిస్ట్రేషన్ అన్ని కులములవారికి Govt/సాఫ్ట్‌వేర్/గెజిటెడ్/ MBBS/ PG/ NRI/Pvt/బిజినెస్/1వ/2వ/లేట్ AP, TS 15 సం॥ Exp. Ph: 8712384555 [H-30503]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam. Ph: 9949233422/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14791]

Brahmin పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam. Ph: 9949233422/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14791]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14791]

Kamma - Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam. Ph: 9949233422/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14791]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14791]

18 సం.ల అనుభవం. జాతక లగ్నంలో వివాహ సమస్య-పరిష్కారములతో సాఫ్ట్‌వేర్, డాక్టర్స్, NRI,Govt., రిచ్ వార్కి పెళ్లి సంబంధాలు ఫాస్ట్ సెటిల్మెంట్. పూర్ణ మ్యాట్రిమోని, తిరుపతి, ఒక నమ్మకం. నమో వెంకటేశాయ. 7093722724. [T-1953]

★

అన్ని కులాల వారికి కట్నం ఇవ్వలేని, నిరుపేద వధువులకు & 1వ, 2వ వివాహము వధువులకు (అమ్మాయిలకు) సంబంధాలు కుదుర్చబడును. రాధ – 7730883543, 7095392432. [W-189187]

Free Registration బ్రాహ్మణ మరియు అన్నికులాల SWE, Govt. Doctors, MNC Matches, Late & 2nd Matches కై సంప్రదించండి: 9704656103, 9533608887 (Whatsapp). [HA-546]

కుటుంబ సభ్యులకు వృద్ధురాలి అప్పగింత



కోర్టు ఆవరణలో వృద్ధురాలిని కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న ఆశ్రమ సభ్యులు

పెబ్బేరు రూరల్: హర్యాన రాష్ట్రానికి చెందిన సీమారాణి మతిస్థిమితం కోల్పోయి తప్పిపోయింది. ఈమె గద్వాల్ సఖి కేంద్రంలో ఉండగా, అక్కడి నుంచి వనపర్తి జిల్లా కేంద్రంలోని చౌడేశ్వరి అనాథ వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతుంది. వనపర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారి కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంఆర్ సునీత చౌడేశ్వరి వృద్ధాశ్రమం సందర్శించారు. అప్పుడు ఈ వృద్ధురాలి వివరాలను నిర్వాహకులతో తెలుసుకున్నారు. హర్యాన న్యాయమూర్తి ద్వారా ఆమె యొక్క వివరాలను కనుగొని శనివారం జిల్లా కోర్టు సముదాయంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వృద్ధాశ్రమం ఆర్గనైజర్ రాము, వెంకటేశ్వరి ఆధ్వర్యంలో సీమారాణిని భర్త, కుటుంబ సభ్యులకు అప్పగించారు.

టీపీసీసీ గౌడ సంఘం రాష్ట్ర చైర్మన్‌గా నాగరాజ్‌గౌడ్



కేశం నాగరాజ్‌గౌడ్

అమరచింత: టీపీసీసీ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర చైర్మన్ పట్టణానికి చెందిన కేశం నాగరాజ్‌గౌడ్‌ను టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నియమించడం హర్షణీయమని డీసీసీ ప్రధాన కార్యదర్శి అయ్యూబ్‌ఖాన్ శనివారం తెలిపారు. కేశం నాగరాజ్‌గౌడ్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం తనవంతు కృషి చేస్తు ప్రజా సమస్యలపై పోరాడుతున్నారని తెలిపారు.

'మిషన్' సక్సెస్..



జిల్లా కేంద్రంలోని జెడ్పీ హెచ్‌ఎస్ ప్రాంగణంలో 'మిషన్' శిక్షణకు హాజరైన అభ్యర్థులు

- పోటీ పరీక్షల ఆశావహులకు ఉచితంగా శిక్షణ అందిస్తున్న ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు
- 'మిషన్' పేరుతో జిల్లాకేంద్రంగా అభ్యర్థులకు తరగతుల నిర్వహణ
- జిల్లావ్యాప్తంగా 54 మంది కానిస్టేబుళ్లుగా ఎంపిక

సాక్షి, నాగర్‌కర్నూల్: పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇస్తూ, ఉద్యోగ సాధనలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతున్నారు ఓ అధికారి. నాగర్‌కర్నూల్ ఎక్సైజ్ స్టేషన్‌లో సీఐగా పనిచేస్తున్న ఏడుకొండలు 'మిషన్' పేరుతో నిరుద్యోగులకు ఉచితంగా శిక్షణను అందిస్తున్నారు. ఇటీవల నిర్వహించిన పోలీస్ కానిస్టేబుల్ నియామక పరీక్షల్లో శిక్షణ తీసుకున్న వారిలో జిల్లా నుంచి 54 మంది అభ్యర్థులు ఎంపికకావడం విశేషం. ఆగస్టులో వెలువడిన ఎస్‌ఐ ఫలితాల్లో జిల్లా కేంద్రం సమీపంలోని నాగనూలుకు చెందిన రాజశేఖర్, వంగూరు మండలం రంగాపూర్‌కు చెందిన సాయికృష్ణ పోలీస్ నియామక పరీక్షల్లో ఎస్‌ఐలుగా ఎంపికయ్యారు. 2015లో మొదలుపెట్టిన 'మిషన్' కార్యక్రమం ద్వారా ప్రస్తుతం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో రాష్ట్రంలోని నలుమూల నుంచి సుమారు 5వేల మంది విద్యార్థులు ఉచితంగా పాఠాలను వింటున్నారు. జిల్లా కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ ప్రాంగణంలో సుమారు 500 మందికి పైగా అభ్యర్థులకు నిత్యం ప్రత్యక్ష బోధన కొనసాగుతుంది. పోలీస్ నియామక పరీక్షలతో పాటు గ్రూప్స్ కోసం అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ, పుస్తకాలను అందిస్తున్నారు.

ఆత్మవిశ్వాసమే ముఖ్యం..



పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు ఒత్తిడి జయించడంతో పాటు నిండైన ఆత్మవిశ్వాసంతో ఉండటమే ప్రధానం. పేద కుటుంబాల నుంచి వచ్చిన అభ్యర్థులకు లక్ష్యంపై స్పష్టమైన అవగాహన, పట్టుదల పెరిగేలా ప్రోత్సహించేందుకు కృషిచేస్తున్నా. ఏ రంగంలో ఉన్నా మెరుగ్గా రాణించేలా చైతన్యం, ప్రేరణ రగిలించడమే మిషన్ లక్ష్యం.

– ఏడుకొండలు, 'మిషన్' నిర్వాహకుడు, ఎక్సైజ్ సీఐ, నాగర్‌కర్నూల్


ఒక్క బుక్ కొనుక్కోలేదు..



నేను 2018 నుంచి మిషన్‌లో భాగస్వామ్యమై చదువుకుంటున్నాను. ఇప్పటి వరకు ఒక్క బుక్ కూడా కొనుక్కోలేదు. ఏడుకొండలు సర్ చెప్పిన నోట్స్ రాసుకున్నా. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం కనీసం 2 గంటల పాటు సర్ చెప్పిన విషయాలను ఫాలో అయ్యాను. ఇటీవల పోలీస్ నియామక ఫలితాల్లో సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపిక కావడం ఆనందంగా ఉంది.

– శిరీష, సివిల్ కానిస్టేబుల్, మంగనూర్, బిజినేపల్లి మండలం

ఒక అంశాన్ని అన్ని కోణాల్లో..



నేను మూడేళ్లుగా మిషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ పొందాను. ఏడుకొండలు సర్ మాకు 13 సబ్జెక్టుల్లో పాఠాలు బోధిస్తారు. ఒక అంశంపై అన్ని కోణాల్లో వివరంగా చెబుతారు. జీవితంలో చదువు ప్రాముఖ్యతపై చెబుతూనే, ప్రభుత్వ ఉద్యోగం రానంత మాత్రాన జీవితం అయిపోదని భరోసా నింపుతారు. ఆగస్టులో వచ్చిన ఫలితాల్లో ఎస్‌ఐగా ఎంపికయ్యాను.

– చెర్క సాయికృష్ణ, రంగాపూర్, వంగూరు మండలం

హైదరాబాద్‌లో లేనివి పాలమూరుకు తెస్తాం



మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: హైదరాబాద్‌లో లేనివి పాలమూరుకు తీసుకువచ్చి మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని శిల్పారామంలో పీఆర్టీయూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. హైదరాబాద్‌లో లేని తీగల వంతెనను మన్యంకొండ దేవస్థానంలో ఏర్పాటు చేస్తున్నామని, అలాగే జంగిల్ సఫారీ, ఎకో అర్బన్ పార్కు లాంటివి నగరంలో లేవని వీటి ద్వారా పాలమూరు మరింత గుర్తింపు వస్తుందన్నారు. ఉపాధ్యాయులకు అన్ని వేళల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. వారి పాత్ర సమాజంలో గొప్పదని, వారు ఎటువంటి అసమానతలు, ప్రలోభాలకు గురికాని సమాజాన్ని విద్యార్థుల ద్వారా నిర్మించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కమలాకర్, చెన్నకేశవరెడ్డి, పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నారాయణగౌడ్, రఘురాంరెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మర్రి ప్రచార రథంపై దాడి

నాగర్‌కర్నూల్ జిల్లా అల్లీపూర్‌లో ఘటన



బిజినేపల్లి పోలీస్‌స్టేషన్‌లో చేతికి గాయాలతో బోయ ఆనంద్

బిజినేపల్లి: నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ప్రచార రథంపై శనివారం సాయంత్రం కొందరు కోడిగుడ్లతో దాడి చేసి, వాహనం అద్దాలు పగులగొట్టారు. 'పదేళ్ల ప్రజాప్రస్థానంలో మర్రన్న యాత్ర' కార్యక్రమంలో భాగంగా ప్రచార రథం శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలంలోని అల్లీపూర్‌కి రాగానే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు కోడిగుడ్లను ప్రచార రథం వాహనంపై విసిరారు. అద్దాలను చేతితో పగలగొట్టడంతో ఓ వ్యక్తి చేతికి స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే పోలీసులు వారిని అడ్డుకుని తమ వాహనంలో బిజినేపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఆ తర్వాత మరి కొందరు గ్రామస్తులు సైతం తమ గ్రామాన్ని ఏం అభివృద్ధి చేశావంటూ మరోసారి కోడిగుడ్లు విసిరారు. తొమ్మిదేళ్లుగా తమ గ్రామానికి చేసిందేమీ లేదని, అంబేడ్కర్ జయంతి వేడుకల సమయంలో ఒకసారి, ఇప్పుడు ఎన్నికల సమయంలో మరోసారి మాత్రమే వచ్చావ్ అంటూ నిలదీశారు. దీంతో బీఆర్‌ఎస్ నాయకులకు, నిరసనకారులకు మధ్య తోపులాట జరగడంతో పోలీసులు చెదరగొట్టారు. ఆ తర్వాత ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి గ్రామంలో కొద్దిసేపు మాత్రమే యాత్ర నిర్వహించి వెళ్లిపోయారు.

రాష్ట్రంలో ఉన్న పథకాలు దేశంలో ఎక్కడా లేవు



మాట్లాడుతున్న మహబూబ్‌నగర్ ఎంపీ శ్రీనివాస్‌రెడ్డి

నవాబుపేట: రాష్ట్రంలో ఉన్నటువంటి అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవని ఎంపీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గురుకుంటలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సీఎం కేసీఆర్ ముందుచూపుతో రాష్ట్రం నంబర్ వన్‌గా నిలిచిందన్నారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ అన్ని ప్రాంతాలు పర్యటించి ప్రజలకు కావాల్సిన అవసరాలపై సుదీర్ఘంగా పరిశీలించి రాష్ట్రం ఏర్పాటు కాగానే వాటిని అమలు చేశారన్నారు. ఎన్నికల కోసం పథకాలు పెట్టే నాయకుడు, కాదని ప్రజల అభ్యున్నతి కోసం పనిచేసే నాయకుడన్నారు. గత ఎన్నికలలో చాలా పథకాలు మేనిఫెస్టోలో లేకుండానే అమలు చేశారన్నారు. కేంద్రం సహకరించకున్న కూడ పథకాలను విజయవంతంగా అమలు చేస్తూ ప్రజలకు మంచి చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటిస్తున్న గ్యారంటీ పథకాలకు గ్యారంటీ లేదని వాటిని ప్రజలు పట్టించుకోవటం లేదన్నారు. అలాగే బీఆర్‌ఎస్ చేపట్టిన పథకాలతో హ్యాట్రిక్ ఖాయమని, ఇందులో ఎలాంటి సందేహం లేదన్నారు. సమావేశంలో కృష్ణరెడ్డి, శేకర్య, శ్రీనివాస్, పురుషోత్తం, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

'అగ్రకుల కంచుకోటలను బద్దలుకొడదాం'

కల్వకుర్తిరూరల్: రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలోని శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే అగ్రకుల కంచుకోటలను బద్దలు కొట్టి బీసీ అభ్యర్థులను గెలిపించుకుందామని బీసీ జనసైన్యం రాష్ట్ర అధ్యక్షుడు నాగేష్‌గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 11న వంగూరు మండలంలోని పంక్షన్‌హాల్‌లో బీసీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, ఈ సభకు అన్ని కుల సంఘాలు, విద్యార్థి యువజన, ఉద్యోగ సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, మహిళా బిల్లులో ఓబీసీ కోటా కేటాయించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి పార్లమెంట్ పరిధిలో బీసీలకు శాసన సభ స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.